క్లుప్తంగా



గిద్దలూరు వైఎస్సార్ సీపీ నేత పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బుధవారం తాడేపల్లిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

నేటి నుంచి వలంటీర్లకు వందనం

పొదిలి రూరల్: పొదిలి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నుంచి 3వ తేదీ వరకు ఉదయం 10 గంటలకు గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లకు సేవా పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. గురువారం పొదిలి నగర పంచాయతీలోని 1, 2, 3, 4, 5, 6వ సచివాలయాల వలంటీర్లకు, 2న కంబాలపాడు, మాదాలవారిపాలెం, మల్లవరం, కుంచేపల్లి, ఆముదాలపల్లి, కొండాయపాలెం సచివాలయాల వలంటీర్లకు, 3న సూదనగుంట, తలమళ్ల, ఉప్పలపాడు, ఏలూరు, పాములపాడు గ్రామ వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తామని వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యదర్శులు పాల్గొనాలని కోరారు.

రుణాల రికవరీ నూరు శాతం చేయాలి

మార్కాపురం టౌన్: గ్రామైక్య సంఘాల్లోని స్త్రీనిధి ఉన్నతి, ఎస్‌వీఈపీ, పీఓపీ రుణాల రికవరీ నూరు శాతం చేయాలని వైఎస్సార్ కేపీ ఏపీఎం రమేష్‌బాబు సూచించారు. బుధవారం పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో వీఓఏలు, గ్రామ సంఘాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా నగదు స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. సభ్యులు జీవనోపాధిని మరింత మెరుగు పరుచుకునేలా వీఓఏలు అవగాహన కల్పించాలని సూచించారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నిధులను ప్రభుత్వం జూలైలో అందజేస్తుందని చెప్పారు. గృహ నిర్మాణాలకు రుణాలు అవసరమైన వారిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ సులోచన, సీసీ మనోకుమారి, అకౌంటెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగానికి దూరంగా ఉండండి

మార్కాపురం: పొగాకు వాడకానికి ప్రజలు దూరంగా ఉండాలని మార్కాపురం డీవైఎం హెచ్‌ఓ డాక్టర్ కె.రాహుల్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు వినియోగంతో క్యాన్సర్, ఉబ్బసం, గుండె, కంటి జబ్బులు వస్తాయన్నారు. ధూమపానానికి దూరంగా ఉండాలని యువతకు సూచించారు. జూన్, జూలై నెలలో పొగాకు రహిత యువత లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు నాగేంద్రరెడ్డి, శ్రీకాంత్ తెలిపారు.

అధికారుల కృషితోనే మండలాభివృద్ధి సాధ్యం

కొమరోలు: మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితోనే మండలాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. శాఖల వారీగా రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ మండలంలో ఎప్పటికప్పుడు అధికారులు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను శాఖల వారీగా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే సమస్యలే ఉండవని తెలిపారు. నీటి సమస్య తలెత్తితే కార్యదర్శులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఎంపీపీ అమూల్య కోరారు. ఎంపీడీవో డి.నరసయ్య, డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీం ఖలీల్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి జార్జి ఎనలేని కృషి

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



జార్జి స్మృతి వనం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

మార్కాపురం: జిల్లాలో వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో విద్యాభివృద్ధికి డాక్టర్ శామ్యూల్ జార్జి విశేషంగా కృషి చేశారని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ జార్జి 91వ జయంతి సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పశ్చిమ ప్రకాశంలో పేద విద్యార్థులకు కార్పొరేట్, సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో జిల్లాలో మొదటి ఇంజినీరింగ్ కాలేజీని 27 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారన్నారు. ఇంకా రాయలసీమ జిల్లాలో పలు చోట్ల బీఈడీ, ఫార్మసీ కళాశాలలు ఏర్పాటు చేసి సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేయడంతోపాటు నాడు-నేడు కింద పాఠశాలల రూపురేఖలు మార్చారని కొనియాడారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ విద్యాకానుక అందించనున్నట్లు పేర్కొన్నారు. తొలుత జార్జి స్మృతివనం వద్ద మంత్రితోపాటు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలు అరికట్టాలి



మాట్లాడుతున్న చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో అనధికార కట్టడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం అమరజీవి పొట్టి శ్రీరాములు కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. 30 అడుగుల ఖాళీ స్థలంలో 5 అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని, హసీన్ హస్పిటల్ సమీపంలో ఇంటి ముందు రోడ్డు పగలగొట్టి డ్రైనేజీ ఏర్పాటు చేశారని, జార్జి ఫార్మసీ కళాశాల పరిసర ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు, కోతులు, పందుల బెడదను నివారించాలన్నారు. మరమ్మతులకు గురైన వీధి లైట్లను ఎప్పటికపుడు మార్చాలని సభ దృష్టికి తెచ్చారు. తన వార్డులో అభివృద్ధి పనులకు అజెండాలో ప్రతిపాదనలు కనిపించలేదని కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ కాలువ పైన డ్రెయినేజీ పైప్ లైన్ నిర్మాణం చేపట్టడంతో లీక్‌లు ఏర్పడినప్పుడు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అన్ని వార్డుల అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తొలుత వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలిపారు.

రేపటి నుంచి తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు



తిరుమలనాథస్వామి మూలవిరాట్

పెద్దారవీడు: మండలంలో చట్లమిట్ల పంచాయతీ రాజంపల్లి సమీపంలో వెలసిన శ్రీ గొడ్రాలికొండ తిరుమలనాథస్వామి భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. 108 దివ్య తిరుపతిల్లో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమే తిరుమలనాథస్వామి దేవాలయం. పశ్చిమ ప్రాంతంలో సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం. శ్రీ కృష్ణదేవ రాయల కాలంలో ముచికుందుల మహర్షి వారిచే ఆలయాన్ని ప్రతిష్టించారు. అప్పటి నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సంతాన రహితులైన దంపతులు నియమనిష్టలతో గిరి (కొండ) చుట్టూ ప్రదక్షిణలు మొనరించి తిరిగితే సంతాన భాగ్యం పొందుతారని భక్తుల నమ్మకం. జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 3వ తేదీన శనివారం తెల్లవారితే ఆదివారం కళ్యాణోత్సవం, 4న సింహ వాహనం, 5న శేష వాహనం, 6న హనుమంత వాహనం, 7న గరుడ వాహనం, 8న గజ వాహనం, 9న రథోత్సవం, 10న అశ్వ వాహనం, 11న హంస వాహనం, 12న స్వామి వారి గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ అర్చకులు భవానీప్రసాద్ తెలిపారు.

అటవీ శాఖలో బదిలీలు



గిద్దలూరు అటవీ శాఖ కార్యాలయం

గిద్దలూరు రూరల్: అటవీ శాఖలో ఉద్యోగుల బదిలీల సందడి నెలకొంది. జూన్ 2, 3వ తేదీల్లో బదిలీల ఉత్తర్వులు ఉన్నతాధికారుల నుంచి అందనున్నాయి. గిద్దలూరు రేంజిలో గుంతపల్లె, తురిమెళ్ల రేంజి ఆరవీటికోట బీటు, బొల్లుపల్లె బీటు.. ఈ మూడు పోస్టుల్లో ఉండే ఎఫ్‌బీఓల కాలపరిమితి పూర్తి కావడంతో ఆయా బీట్లు ఖాళీలుగా ఏర్పడనున్నాయి. వాటి కోసం ఎఫ్‌బీఓలు 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవిగాక ఎప్పటి నుంచో తురిమెళ్ల రేంజిలో ఎఫ్‌బీఓ పోస్టు, వెలగలపాయ ఈస్ట్ బీటు, గిద్దలూరు రేంజిలో కొత్తకోట బీటుల్లో ఏబీఓలే ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్నారు. ఎక్కువ మంది కొత్తకోట బీటు పోస్టు కోసం పోటీ పడుతున్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులకు నాయకుల నుంచి సిఫార్సు లేఖలను పెద్ద ఎత్తున తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఒక వైపు యూనియన్ నాయకుల సిఫార్సులు, మరో వైపు రాజకీయ నాయకుల సిఫార్సుల కోసం అటవీ శాఖలోని ఎఫ్‌బీఓలు పరుగులు తీస్తున్నారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరం



వాలీబాల్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

మార్కాపురం: స్థానిక రాయల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాలలో గత 20 రోజులుగా ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. 30 మంది విద్యార్థులకు ఫుట్‌బాల్, 40 మంది విద్యార్థులకు వాలీబాల్ పోటీల్లో శిక్షణ ఇస్తున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ, ప్రధాన కోచ్ రహ్మతుల్లా తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు చిన్నారులను సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారు. శిక్షణలో పాల్గొంటున్న విద్యార్థులకు బుధవారం అల్పాహారాన్ని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ షేక్ కరీముల్లా, వార్డు ఇన్చార్జి ఉత్తమ్‌కుమార్ అందించారు. ఈ సందర్భంగా రహ్మతుల్లా మాట్లాడుతూ.. గడిచిన నాలుగేళ్లలో తమ సంస్థ ద్వారా సుమారు 500 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. నలుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పతకాలు సాధించారని చెప్పారు.

నేటి నుంచే పింఛన్ల పంపిణీ

పుల్లలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న వివిధ రకాల పింఛన్లను గురువారం నుంచే గ్రామాల్లో పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు. మండలంలో మొత్తం 7,954 మందికి పింఛన్లు ఇవ్వనున్నట్లు చెప్పారు. వాటిని వలంటీర్ల ద్వారా పంపిణీ చేయనున్నామని, త్వరగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

విత్తన దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ



విత్తనాల షాపును తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

దర్శి టౌన్: పట్టణంలో విత్తన దుకాణాలపై విజిలెన్స్ అధికారులు బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి హర్ష, సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో దాడులు చేసి రికార్డులు పరిశీలించారు. దర్శిలో విజయసారథి ఎజెన్సీస్, జై కిసాన్ దుకాణాలు తనిఖీ చేశారు. జమ్మినేషన్ పరిశీలించారు. సోర్స్ సర్టిఫికెట్స్ పరిశీలించారు. నాలుగు ఐటమ్స్‌కు సోర్స్ సర్టిఫికెట్ లేక పోవడంతో అమ్మకాలు నిలుపుదల చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. రైతులు బిల్లులు తీసుకోవాలని చెప్పారు. వ్యవసాయాధికారి బాలకృష్ణనాయక్, విజిలెన్స్ తహసీల్దార్ పాల్, ఎస్ఐ నాగేశ్వరరావు, హెడ్‌కానిస్టేబుల్ రవి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

● దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్



ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

తాళ్లూరు: గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్ హెచ్చరించారు. మండలంలోని సోమవరప్పాడులో బుధవారం గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలతో.. జీవితాలపై ప్రభావం అనే అంశంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తే జైలు పాలవుతారని, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని పేర్కొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. దర్శి సీఐ రామకోటయ్య, ఎస్ఐ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ట

ముండ్లమూరు: మండలంలోని పులిపాడు శివాలయం వద్ద విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్ధనారీశ్వరీ విగ్రహం, నందీశ్వరుడు, విఘ్నేశ్వరుడు, వినాయక, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛరణలతో వైభవంగా ప్రతిష్ఠించారు. భక్తులకు అన్నదానం చేశారు.



సేవా వజ్రను సన్మానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

15 రోజుల్లో హౌసింగ్ సమస్యల పరిష్కారం

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

కురిచేడు: హౌసింగ్ లబ్ధిదారులకు సహకరించి త్వరితగతిన బిల్లులు చేయాలని దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే లబ్ధిదారులను పిలిచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిపై అధికారులతో ఆయన సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలని, కొత్త సమస్యలు సృష్టించవద్దని సూచించారు. ప్రభుత్వం పథకాలు ఇస్తున్నా వాటిని ఇంజినీరింగ్ సిబ్బంది మోకాలడ్డవద్దని, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని హితవు పలికారు. ప్రజలు చెప్పిన సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించి 15 రోజుల్లో బిల్లులు చెల్లించేందుకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంజూరైన ఇళ్లకు బిల్లులు చేయకుండా ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కొత్తగా వచ్చే అర్జీలను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. హౌసింగ్ ఉన్నతాధికారులతో మాట్లాడి బిల్లులు చెల్లించేందుకు వారి నుంచి అనుమతి పొందామని పేర్కొన్నారు. అనంతరం మండలంలో ఉత్తమ సేవలందించిన 145 మంది వలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేశారు. వారిలో సేవా వజ్రను మండలంలోని పెద్దవరం గ్రామ వలంటీర్ చెన్నంశెట్టి అనూషను వరించింది. సేవారత్న ఐదుగురు, సేవా మిత్రలు 139 మందికి శాలువాలు కప్పి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకట నర్సయ్య, ఆవుల లక్ష్మీదేవి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కేసనపల్లి నాగేశ్వరరావు, కురిచేడు, కల్లూరు సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, నక్కా రామకృష్ణయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, నాయకులు మేరువ సుబ్బారెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, కండె గంగయ్య, ఇందూరి సుబ్బారెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, చిన పెద్దయ్య, తెల్లమేకల వెంకటేశ్వర్లు, గొట్టిపాటి బాలకోటయ్య, గొట్టిపాటి బొల్లికొండయ్య, వరికూటి వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, సిద్ధి వెంకటరెడ్డి, చెన్నంశెట్టి గురవయ్య, ఎంపీడీఓ వసంతరావునాయక్, తహసీల్దార్ షేక్ నాగూల్ మీరా, హౌసింగ్ డీఈఈ నిరీక్షణరావు, ఏఈ మనోహరబాబు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పాలన

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణగోపాల్



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి టౌన్: ప్రజా సంక్షేమం, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని నాలుగో సచివాలయం పరిధి లంకోజనపల్లి రోడ్, 9వ వార్డులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు వివరించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నవరత్నాల అమలుతో అర్హులకు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ జీఎస్ అచ్చారావు, ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, కౌన్సిలర్లు మోహన్‌రెడ్డి, వీసీరెడ్డి, బాబు, సర్పంచిల సంఘ అధ్యక్షుడు కీసరి రామ్‌భూపాల్‌రెడ్డి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవ ప్రసాద్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ విమల రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ పాణ్యం రహమాన్, సొసైటీ మాజీ అధ్యక్షుడు పూసల చిన్నయ్య, కట్టికోట హరీష్, మిల్లర్ బుజ్జి, యర్రయ్య, గంజి వెంకటేశ్వరరెడ్డి, కిక్కిరు రమణారెడ్డి, కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, కొడవటి జాన్, బ్రహ్మయ్య, కర్నా రమణారెడ్డి, పాశం జయసింహా, మజ్నువలి, బాజీ, సచివాలయ కన్వీనర్ రాజేష్, మున్సిపల్ కమిషనర్ మహేష్, విద్యుత్ ఏఈ ప్రసాద్, హౌసింగ్ షేక్ షాకీర్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పెద్దారవీడు: మండలంలోని దేవరాజుగట్టు సచివాలయం పరిధి ఎస్.కొత్తపల్లెలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నాసర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ముఖ్య అతిథిగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనాలని ఆయన కోరారు.

ఏవోకు ఎంపీడీవోగా పదోన్నతి

పుల్లలచెరువు: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న పంచాయతీరాజ్ సిబ్బందికి ఎంపీడీవోలుగా ప్రమోషన్ ఇచ్చింది. ఆ జాబితాలో పుల్లలచెరువు ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారిగా పనిచేస్తున్న ఆర్.రాజ్యలక్ష్మి ఉన్నారు. ఆమెకు ఎంపీడీవోగా ప్రమోషన్ వచ్చింది. తనను ఎంపీడీవోగా బాపట్ల జిల్లాకు కేటాయించారని, త్వరలోనే నియామక పత్రం తీసుకుని విధుల్లో చేరతానని చెప్పారు.

పౌరహక్కుల దినోత్సవం

దర్శి టౌన్: పౌరహక్కుల దినోత్సవం చందలూరులో సర్పంచి మారెళ్ల రమణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కాలనీలో ఉన్న పలు సమస్యలను దళిత సేన ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాదిగ, మహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జి గట్టుపల్లి ప్రసాద్, దళిత సేన నియోజకవర్గ అధ్యక్షుడు మార్కులు అధికారుల దృష్టికి తెచ్చారు. తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామారావు, వీఆర్‌ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

అర్ధవీడు (కంభం): మండలంలోని పెద్ద కందుకూరు శ్రీ పట్టాభిరామస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నారు అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ వ్యక్తిత్వంపై శిక్షణ

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని శ్రీసత్య సేవా సమితి మందిరంలో విద్యార్థులకు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తున్నారు. బుధవారం ఎస్ఐ శ్రీనివాసరావు, ఫారెస్ట్ రేంజి అధికారి విశ్వేశ్వరరావులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సేవా సమితి ఆర్గనైజర్ తంగిరాల రామిరెడ్డి, శేఖర్, ఉపాధ్యాయులు కిరణ్ కిశోర్‌కుమార్, వర్ధన్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన పీడీ

పెద్దదోర్నాల: మండల పరిధిలోని చిన్న దోర్నాలలో జరుగుతున్న ఉపాధి పనులను ఆ పథకం పీడీ శీనారెడ్డి బుధవారం పరిశీలించారు. రోజువారీ వేతనం 272 రూపాయలు పడేవిధంగా పనులు చేయాలని కూలీలలకు సూచించారు. అనంతరం ఐటీడీఏ పరిధి బయన్న చెంచుగూడేన్ని ఆయన సందర్శించి కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించారు. చెంచు గిరిజనుల కూలీలు చేసిన పనులు చూసి పీడీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీఓ అన్నపూర్ణ, ఐటీడీఏ ఏపీఓ ఉమా మహేష్, సాగర్, ఈసీ శ్రీనివాసరెడ్డి, సాంకేతిక సహాయకులు షేక్ లాల్ అహ్మద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

● కనిగిరి ఆర్డీఓ అజయ్‌కుమార్



అధికారుల నుంచి స్థలాల వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ

దర్శి టౌన్: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి ఆర్డీఓ అజయ్‌కుమార్ హెచ్చరించారు. దర్శిలో పలుచోట్ల ఆక్రమణకు గురైన భూములను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రాపర్టీ కొనుగోలు సమయంలో సరైన ధ్రువ పత్రాలు చూసుకుని కొనుగోలు చేసుకోవాలని చెప్పారు. సరైన పత్రాలు లేకుండా కొనుగోలు చేసి ఇబ్బందులు పడొద్దని చెప్పారు. ప్రభుత్వ స్థలాలు మున్సిపాలిటీ, తహసీల్దార్ పర్యవేక్షణలో ఉంటాయని, ఆయా స్థలాలు ఆక్రమణలకు చేసినా, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, నగర పంచాయితీ కమిషనర్ మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజల్లో ఎంపీ జీవీఎల్, కుటుంబ సభ్యులు

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపుర సుందరీదేవి ఆలయంలో బీజేపీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం ఆలయాలను సందర్శించిన ఆయనకు అర్చకుడు సాదర స్వాగతం పలికారు. ఆలయంలో కుంకుమార్చన చేశారు. అనంతరం ఆశీర్వచనం, ప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట స్థానిక బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కె.పిచ్చయ్య, స్థానిక నాయకుడు కె. శ్రీనివాసరెడ్డి ఉన్నారు.